క్లుప్తంగా

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

పార్వతీపురం టౌన్: పార్వతీపురం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ రామప్పలనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన బోను గౌరీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొంటారని పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులంతా హాజరుకావాలని కోరారు.

ఆడుదాం-ఆంధ్రాతో బహుళప్రయోజనం

● ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి



సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆడుదాం-ఆంధ్రా క్రీడాపోటీల్లో పాల్గొంటే ఆరోగ్యరీత్యా, విజ్ఞాన పరంగా ,క్రీడా నైపుణ్యం పరంగా, రుగ్మతల నివారణకు ఉపయోగపడుతుందని ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు గ్రామాల్లో క్రీడాకారుల వివరాలను సచివాలయాల్లో రిజిస్టర్ చేయాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న యువతీ యువకులు టీమ్‌లుగా ఏర్పడి నిర్దేశించిన సచివాలయాల్లో పేర్లు ఎన్‌రోల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సారా స్థావరాలపై దాడులు

గుమ్మలక్ష్మీపురం: ఎల్విన్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగన్నగూడ గ్రామ పరిసరాల్లో నిర్వహిస్తున్న సారా స్థావరాలపై మంగళవారం తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్టు ఎల్విన్‌పేట ఎస్‌ఐ ఎస్.షణ్ముఖరావు తెలిపారు. దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 500 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి పారబోయడం జరిగిందని, భారీగా ప్లాస్టిక్ టబ్బులను స్వాధీన పర్చుకున్నట్టు తెలిపారు.

చిదిమి పాఠశాలకు ఎల్‌ఈడీ ప్రాజెక్టు వితరణ



మాట్లాడుతున్న సర్పంచ్ ఉమామహేశ్వరరావు

వీరఘట్టం: మండలంలోని చిదిమి పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి భౌరోతు శ్రీనివాసరావు రూ.లక్ష విలువ గల ఎల్‌ఈడీ ప్రాజెక్టు, కంప్యూటర్ సిస్టమ్‌ను వితరణగా మంగళవారం అందజేశారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు ఆలుబిల్లి శ్రీహరినాయుడు ప్రింటర్‌ను వితరణగా ఇచ్చారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి చేదోడుగా నిలవడం గొప్ప విషయమని సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు అన్నారు. నాడు - నేడు ద్వారా కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుండగా దీనికి పూర్వ విద్యార్థులు కూడా తమ సహకారాన్ని అందించడం శుభ పరిణామమని సర్పంచ్ అన్నారు. అనంతరం ఎంఈఓలు డి.గౌరినాయుడు, ఆర్.ఆనందరావు ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల బడ్జెట్ ఆమోదం



బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ రామారావు

గరుగుబిల్లి: రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించిన మండల అంచనా బడ్జెట్ ఎంపీపీ ఉరిటి రామారావు అధ్యక్షతన ఆమోదం పొందింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామారావు అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. 2023-24 ఏడాదికి సంబంధించి సవరణ బడ్జెట్‌లో రూ.20,70,072లు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.26,03,193లు రాబడులుగా వస్తాయని అంచనా వేశారు. మహిళ శిశు సంక్షేమం కోసం 15 శాతం, ఎస్సీ సంక్షేమం కోసం 15శాతం, ఎస్టీ సంక్షేమం కోసం 6శాతం, అభివృద్ధి పనులు, సంక్షేమం నిమిత్తం 23 శాతం, అత్యవసర పరిస్థితిలో మంచినీటి సౌకర్యం కోసం 12శాతం పరిపాలన ఖర్చులు 15శాతం, కంటింజెన్సీ వ్యయం కింద 4శాతం నిధులు వ్యయం చేయనున్నట్టు బడ్జెట్‌లో పొందుపరిచి ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ జి.పైడితల్లి, వైస్ ఎంపీపీలు బి.లక్ష్మి, ఎస్.లక్ష్మి, ఎంపీటీసీలు సీహెచ్ రూపవతి, డి.నారాయణమ్మ, జి.అన్నపూర్ణమ్మ, వై.పార్వతి, ఎం.సింహాచలంనాయుడు, కె.భరత్‌కుమార్ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం రేపు

గరుగుబిల్లి: మండలంలోని రావుపల్లిలో శ్రీ సత్యసాయిబాబా మందిర ప్రాంగణంలో గురువారం శ్రీకాకుళం రాగోలు జెమ్స్ ఆస్పత్రి సిబ్బంది, ఆశ హెల్పింగ్ హ్యాండ్స్, స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు జెమ్స్ ఆస్పత్రి పీఆర్‌ఓ అరసాడ రాజు తెలిపారు. ఈ శిబిరంలో పలు రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకంలో జెమ్స్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలను చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి

జ్యోతిరావు పూలే

● ఎమ్మెల్యే జోగారావు



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్:

అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని వైఎస్సార్‌మార్గ్ కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో మంగళవారం ఆయన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయిత, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కులాల ప్రజ ల కు విద్యను అందించడంలో ఆయన భావిభారతదేశానికి గొప్ప సంస్కర్తగా నిలిచిన మహనీయుడు మహాత్మాజ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన, ఆయన భార్య సావిత్రి బాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులని గుర్తు చేశారు.

పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన

జ్యోతిరావు పూలే ఆశయాలను పుణికిపుచ్చుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు, పేదరిక వ్యవస్థ నిర్మూలన, అన్నివర్గాల వారికి సమానగౌరవం కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్లు, వైఎస్సార్‌సీపీ మూడు మండలాలు, పట్టణ అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జేసీఎస్ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, ఏఎంసీ డైరెక్టర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మక్కువలో..

మక్కువ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అధ్యక్షురాలు ఆర్.ఇందిర ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త అని, ఆయన మార్గంలో విద్యార్థులు, యువత పయనించి, మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

దూడలకు బ్రూ సెల్లా వ్యాక్సిన్

● పశుసంవర్థక శాఖ ఎ.డి డాక్టర్ సీహెచ్ దీనకుమార్



దూడకు వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్యురాలు జానకి

సీతానగరం: ప్రభుత్వం పాడి సంపదను పెంపొందించడానికి, దూడలలో వచ్చే వ్యాధుల నివారణకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందని పశుసంవర్థక శాఖ ఎ.డి డాక్టర్ సీహెచ్ దీనకుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన సీతానగరం మండలంలోని పెదభోగిలిలో పశువైద్య సిబ్బంది బ్రూసెల్లా వ్యాధినిరోధక వ్యాక్సిన్ వేస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వ్యయప్రయాసలో కోర్చి, పెంచుతున్న 4 నెలల వయస్సు నుంచి 8 నెలల వయస్సులోపు గల ఆడ దూడలకు బ్రూసెల్లా వ్యాధి లక్షణాలున్నాయని గుర్తించిన ప్రభుత్వం వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యగా వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడతగా వ్యాక్సిన్ వేశామని, రెండవ విడతగా ఇప్పుడు వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. రెండవిడతలో బలిజిపేట మండలంలో 715 దూడలకు వ్యాక్సిన్ వేయాలని నిర్ధారించి ఇప్పటికి 53 దూడలకు వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. అలాగే సీతానగరం మండలంలో 727 దూడలకు గాను 18 దూడలకు వేసినట్లు తెలిపారు. బ్రూసెల్లా వ్యాధి లక్షణాలు ఉన్న చూడి పశువులు అబార్షన్‌కు గురవుతాయని, పశువుల్లో 104 నుంచి 105 డిగ్రీల జ్వరం ఉంటుందని తెలియజేశారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

● ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన



ఆలయ ప్రతిష్టలో పాల్గొన్న జమ్మాన ప్రసన్నకుమార్

బలిజిపేట: ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ ఎల్లమ్మ తల్లిని కోరుకున్నారు. ఈ మేరకు మండలంలోని గంగాడలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం గ్రామపెద్దలతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ప్రభుత్వం అన్ని విధాలా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోందని చెప్పారు. ప్రజలు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



ఎస్సై నరేష్‌కు బొకేలిచ్చి స్వాగతించిన ఎంఎస్పీలు

సీతానగరం: మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరి సహకారం కోరతానని ఎస్సై ఎం.నరేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండలంలోని సచివాలయాల మహిళా పోలీసులు (ఎంఎస్పీలు), రాజకీయ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం.నరేష్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలోని జియ్యమ్మవలస, పార్వతీపురం టౌన్, గరుగుబిల్లి తదితర పోలీస్‌స్టేషన్లలో ఎస్సై బాధ్యతలు తాను నిర్వర్తించినట్లు తెలియజేశారు. ఎటువంటి సమస్యనైనా ఉన్నతాధికారులకు తెలియజేసి తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని తనకు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని చెప్పారు. ఎంఎస్పీలకు నిర్దేశించిన గ్రామాల్లో ఎటువంటి సంఘటనలు తెలిసినా, వారి దృష్టికి వచ్చిన వెంటనే సమాచారం ఇవ్వాలని, ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచి పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో ఎంఎస్పీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

దేవాదాయ భూముల వివరాలు ఇవ్వండి



తహసీల్దార్ బాలమురళీకృష్ణతో మాట్లాడుతున్న దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రాజకుమారి

సాలూరు: మండలంలోని నెలిపర్తి వద్ద ఉన్న దేవాదాయ శాఖ భూముల వివరాలు ఇవ్వాలని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రాజకుమారి కోరారు. ఇదే విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈవో ప్రసాదరావుతో కలిసి, తహసీల్దార్ బాలమురళీకృష్ణతో మంగళవారం సమావేశమైన ఆమె నెలిపర్తి రెవెన్యూ పరిధిలోని 52-1 నుంచి 58-3 సర్వే నంబర్లు కలిగిన భూముల వివరాలు చెప్పాలన్నారు. సాలూరు బైపాస్ రోడ్డు నిర్మాణ సమయంలో సదరు భూములను సాగుచేస్తున్న టీడీపీకి చెందిన కొంతమంది నష్టపరిహారం సొమ్మును దేవాదాయ శాఖకు అందించకుండా, అక్రమాలకు పాల్పడినట్లు ఇటీవల సాలూరులో జరిగిన స్పందన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిరిడి రామకృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేసేందుకు జేసీ ఆదేశించగా, ఆమె తహసీల్దార్‌ను కలిసి, వివరాలు సేకరిస్తుండడం గమనార్హం.

త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

● ఎంపీపీ శ్యామల, జెడ్పీటీసీ లక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టి శ్యామల

కొమరాడ: వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు వరి కోతలు వేగవంతం చేశారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు వేగవంతం చేయాలని ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎంపీపీ శెట్టి శ్యామల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మండల స్థాయి అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలు నివేదించారు. అధికారుల తీరుపై పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ శ్యామల మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలులో రైతు భరోసా కేంద్రాల్లో ముందస్తు ప్రణాళికతో గోనె సంచులు, టార్పలిన్లు రైతులకు ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన గ్రామాల్లో చురుగ్గా రహదారి పనులు జరుగుతున్నాయన్నారు. తహసీల్దార్ భుజంగరావు, ఎంఈఓ జామి నారాయణస్వామి, ఏఓ శంకరరావు, వైస్ ఎంపీపీలు నంగిరెడ్డి శరత్‌బాబు, కేంద్రక అన్నపూర్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెలగవాడలో పంట కోత ప్రయోగం



పంటకోత ప్రయోగాలు చేస్తున్న అధికారులు

పాలకొండ రూరల్: మండలంలోని వెలగవాడ గ్రామంలో మంగళవారం అర్థ గణాంక, వ్యవసాయ అధికారుల సమక్షంలో పంటకోత ప్రయోగాలు చేపట్టారు. అభ్యుదయ రైతు కె.ప్రసాదరావు పొలంలో చేపట్టిన ప్రయోగాల్లో ఎకరాకు 22 నుండి 26 బస్తాల మధ్య దిగుబడి వచ్చినట్టు గణాంకాలు తెలిపాయి. సాగునీటి ఇబ్బందుల కారణంగా దిగుబడి తగ్గినట్టు రైతులు పేర్కొన్నారు.

సాధికార యాత్ర సభా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ



కురుపాంలో సభాస్థలాన్ని పరిశీలిస్తున్న పాలకొండ డీఎస్పీ కృష్ణారావు

కురుపాం: నియోజకవర్గ కేంద్రం కురుపాంలో బుధవారం జరగనున్న వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార యాత్ర బహిరంగ స్థలాన్ని పాలకొండ డీఎస్పీ జీవీ కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. ఎల్విన్‌పేట సీఐ సత్యనారాయణ, కురుపాం ఎస్‌ఐ సీహెచ్ ప్రసాద్‌తో సమీక్షించారు. యాత్రకు ఎటువంటి ట్రాఫిక్ సమస్య లేకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వాహన రాకపోకల దారి మళ్లింపుపై ఆరా తీశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కురుపాం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించారు.

వాహనాల దారి మళ్లింపు

కురుపాం: కురుపాంలో బుధవారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు లేకుండా వాహనాల రాకపోకల దారి మళ్లించినట్టు ఎస్‌ఐ సీహెచ్ ప్రసాద్ మంగళవారం తెలిపారు. గుమ్మలక్ష్మీపురం నుంచి వచ్చే వాహనాలు కురుపాం ప్యాలెస్ రోడ్డు మీదుగా సామాజిక ఆరోగ్య కేంద్రం పక్క నుంచి దారి మళ్లించినట్టు తెలిపారు. పార్వతీపురం నుంచి వచ్చే వాహనాలు పెదమేరంగి నుంచి అల్లువాడ జంక్షన్ మీదుగా రావాడ గ్రామం నుంచి కురుపాం రోడ్డు జంక్షన్ వైపు మళ్లించినట్టు పేర్కొన్నారు.

సంక్షేమ పాలనకు మళ్లీ జగనే రావాలి



బలిజిపేట: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన జెడ్పీటీసీ రవికుమార్

బలిజిపేట: రాష్ట్రంలో సంక్షేమపాలన కొనసాగాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డే సీఎంగా కొనసాగాలని జెడ్పీటీసీ ఎ.రవికుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన బలిజిపేట మండలంలోని అంపావల్లి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిపాలనలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందాయన్నారు. ప్రతి ఇంటికి అర్హతలను బట్టి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. వీటి అమలులో రాజకీయ ప్రమేయాలు, దళారీతనం లేదని, ప్రజలు నాయకుల చుట్టూ ప్రదక్షిణ చేయకుండా నేరుగా వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం ద్వారా మేలుపొందిన ప్రజలు తిరిగి జగన్మోహన్ రెడ్డికే పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎస్.సురేష్, ఎస్.వెంకటినాయుడు, సర్పంచ్ జి.లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు పకీరునాయుడు, సత్యంనాయుడు, కురిమినాయుడు, ఎం.సాంబమూర్తి, వై.లక్ష్మణనాయుడు, బి.సుబ్బినాయుడు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

బూర్జలో వైఏపీ నీడ్స్ జగన్ సదస్సు..

సీతానగరం: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నాలుగున్నరేళ్లుగా రాజకీయాలకు అతీతంగా సేలందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ అన్నారు. ఈ మేరకు మంగళవారం సీతానగరం మండలంలోని బూర్జలో వైఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం సర్పంచ్ జి.దాసు, పీఏసీఎస్ చైర్మన్ టి.సూరపునాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలనలో బూర్జ పంచాయతీ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతికుటుంబానికి ప్రత్యక్షంగా రూ.17 కోట్ల, 23లక్షల, 84 వేల, 409లు, పరోక్షంగా రూ.5 కోట్ల 76లక్షల, 24 వేల, 645లతో మేలు జరిగిందన్నారు. ప్రజల అవసరాలను తీర్చుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి, ఈఓపీఆర్డీ కె.కుమారవర్మ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బి.ముకుందరావు, వై.గోపాలనాయుడు పాల్గొన్నారు.



పాచిపెంట: గొట్టూరు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



సీతానగరం: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, బి.శ్రీరాములునాయుడు

మక్కువ: మండలంలోని చప్పబుచ్చంపేటలో వైఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు ఈ నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి, జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరుగుతున్న మేలును తెలిపారు. పార్టీ నాయకుడు చప్ప సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాచిపెంట: సాలూరు పట్టణంలోని 13, 17వ వార్డు సచివాలయాల పరిధిలో, పాచిపెంట మండలంలోని గొట్టూరు, సాలూరు మండలంలోని అన్నంరాజువలస గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు తొలుత ప్రభుత్వ పథకాల బోర్డులు, పార్టీ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభల్లో ఈ నాలుగున్నరేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పువ్వల ఈశ్వరమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ దండి అనంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



మక్కువ: ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు రంగునాయుడు

భూమిపై సంపూర్ణ హక్కులు



రైతులకు పట్టాలను అందజేస్తున్న ఎంపీపీ రామారావు, జెడ్పీ వైస్‌చైర్మన్ బాపూజీనాయుడు

గరుగుబిల్లి: దీర్ఘకాలికంగా సేద్యం చేస్తున్న అసైన్డ్ భూములపై రైతులకు సంపూర్ణ హక్కును కల్పించేందుకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసినట్టు ఎంపీపీ ఉరిటి రామారావు, జెడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జీవీ జనార్దనరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన భూపట్టాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న భూములకు పూర్తి హక్కులను కల్పిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతులకు పట్టాలను అందజేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రస్తుత జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగుతుందన్నారు.పార్టీలకు అతీతంగా సాగు చేసిన భూములకు పట్టాలను పంపిణీచేసినట్టు తెలిపారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న జిల్లా వినియోగదారుల సమాచార కేంద్ర నిర్వాహకురాలు నాగమణి

గుమ్మలక్ష్మీపురం: వినియోగదారుల హక్కులపై విద్యార్థులంతా కనీస అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్ర నిర్వాహకురాలు పట్నాయకుని నాగమణి అన్నారు. గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కులు, చట్టాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు చేసే ప్రతీ వస్తువు యొక్క నాణ్యత, పరిమాణాలు, నిర్ణీత ధరలపై ప్రశ్నించే హక్కు వినియోగదారులకు/కొనుగోలుదారులకు ఉంటుందని ఆ క్రమంలో వినియోగదారులకు ఎటువంటి నష్టం జరిగినా వినియోగదారుల సమాచార కేంద్రానికి సమాచారం ఇవ్వడం లేదా ఫిర్యాదు చేయడం వల్ల తగిన న్యాయం జరుగుతుందన్నారు. వినియోగదారులకు న్యాయం చేకూర్చేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వినియోగదారుల కోర్టులు పని చేస్తున్నాయన్నారు. వినియోగదారులంతా న్యాయం కోసం రాత పూర్వకంగా లేదా అంతర్జాలం ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

తనిఖీలు చేయించుకోవాలి

గరుగుబిల్లి: బోధ వ్యాధి అనుమానం ఉన్నవారు తనిఖీలు చేయించుకోవాలని రావుపల్లి సర్పంచ్ బి.మహేశ్వరరావు అన్నారు. మండలంలోని రావుపల్లిలో గరుగుబిల్లి పీహెచ్‌సీ, స్థానిక సబ్‌సెంటర్ సిబ్బంది గ్రామంలోని రామమందిరం వద్ద బోధ కాలుకు సంబంధించి నాలుగు బృందాలు మంగళవారం తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా అనుమానం వస్తే తప్పనిసరిగా తనిఖీలను చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.